క్లుప్తంగా

కోమటితిప్ప మత్స్యకార సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం



మత్స్యకార సొసైటీకి ఎన్నికైన సభ్యులు

మొగల్తూరు: మండలంలోని కోమటితిప్ప గ్రామంలోని శ్రీరామ మత్స్యకార కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారులు పి.లావణ్య, బి.నర్సింహ స్వాములు తెలిపారు. శనివారం కోమటితిప్పలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా కొప్పాడ బాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా తిరుమాని పూర్ణ చంద్రరావు, కార్యదర్శిగా కొల్లాటి ఏసు రాజు, సభ్యులుగా కొల్లాటి సురేష్, కృష్ణ భగవాన్, ప్రభాకర్, వెంకటసుబ్బారావు,వాతాడి కుమార స్వామి, తమ్ము వెంకటేశ్వర్లు తదితరులు ఎన్నికయ్యారన్నారు. కార్యక్రమంలో కె.నర్సింహస్వామి, తిరుమాని చక్రవర్తి, సుబ్బారావు, అల్లూరి రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మొగల్తూరు: స్థానిక సుబ్రహ్మణ్యపురంలో ఉన్న శ్రీ వల్లీదేవ సేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు ఆదూరి సాంబమూర్తి, అనసూయ దంపతులు శుక్రవారం రూ.50 వేలు విరాళం అందజేశారు. ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ఈ మొత్తాన్ని వినియోగించాలని నిర్వాహకులను కోరారు. దాత సాంబమూర్తికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

దాళ్వా సాగుకు సమాయత్తం కావాలి



రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ అనిలకుమారి

నరసాపురం రూరల్: రైతులందరూ దాళ్వా సాగుకు సమాయత్తం కావాలని ఏడీఏ ఈదా అనిలకుమారి కోరారు. ఈ నెల 15వ తేదీ నాటికి నారుమడులు వేసుకోవాలన్నారు. రైతులు నేరుగా వెదజల్లే పద్ధతిలో సాగు చేసుకుంటే వారం, పదిరోజులు ఆదా అవుతాయన్నారు. మెరక చేలల్లో తప్పనిసరిగ్గా వెదజల్లే పద్ధతి ద్వారా సాగు చేస్తే ఎకరానికి రూ.5 వేలు ఆదా అవుతుందన్నారు. దాళ్వాకు శాస్త్రవేత్తలు ఎంటీయూ 1153, 1156, 1121, ఎంసీఎం100 రకాలను సిఫార్సు చేశారన్నారు. నారుమడులు వేయాలనుకునే రైతులు ముందుగా విత్తన శుద్ధి చేసుకుంటే మంచి దిగుబడులు పొందవచ్చని ఏడీఏ రైతులకు సూచించారు.

క్యాన్సర్ బాధితురాలికి సాయం



బాధితురాలికి సాయం చేస్తున్న కాపు క్లబ్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహనరావు బాధితురాలికి రూ.10 వేలు అందజేశారు. క్లబ్ అధ్యక్షులు జక్కంపూడి మదన్ మాట్లాడుతూ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కె.మణికుమారి సమస్య తమ క్లబ్ దృష్టికి రావడంతో క్లబ్ ఆధ్వర్యంలో నగదు అందజేశామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ వేరుకొండ దుర్గాప్రసాద్, పోకల రాము, కంచుస్తంభం సుబ్రహ్మణ్యం, సత్తినీడి రాజా పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారి మహేశ్వరరావు

పాలకొల్లు అర్బన్: ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ప్రతి శుక్రవారం మురికివాడల్లో ప్రతి ఇంటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి మహేశ్వర రావు కోరారు. డ్రైడేలో భాగంగా శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్, ఎమ్మార్వో కార్యాలయం వీధి, కబేళా ప్రాంతాల్లో మహేశ్వరరావు పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డ్రమ్ములు, కొబ్బరి బొండాలు, పాత టైర్లు, డ్రెయినేజీలను పరిశీలించారు. ఆయన వెంట డీఎంఓ గులాబ్ రాజ్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్, ఏఎంఓ శ్రీనివాసరావు, వై.బాలచంద్రుడు తదితరులు ఉన్నారు.



అధ్వానంగా ఉన్న కొత్తనవరసపురం రహదారి



మత్స్యపురి వంతెన వద్ద నుంచి మల్లవరం వెళ్లే రహదారి దుస్థితి



లిఖితపూడి, సరిపల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు దుస్థితి

ప్రచారం ఘనం.. పనులు శూన్యం

● అధ్వాన రోడ్లతో అగచాట్లు ● ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గోతులు లేని రహదారులు చూస్తారని ప్రచారంలో ఊదరగొట్టిన కూటమి నాయకులు.. అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా గ్రామాల్లోని రహదారులు అభివృద్ధి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో నరసాపురం మండలంలో రహదారులు గోతులుపడి అధ్వానంగా మారాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఈ రోడ్ల పరిస్థితి మరింత దిగజారింది. ప్రయాణికులు ఈ రోడ్ల మీద ప్రయాణం చేయడానికి చాలా అవస్థలు పడుతున్నారు. అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఎన్ని వినతి పత్రాలు సమర్పించినా ప్రయోజనం శూన్యమని చెబుతున్నారు. ప్రభుత్వానికి నివేదిక పంపామని, నిధులు విడుదలైన వెంటనే పని చేస్తామని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా సరిపల్లి, లిఖితపూడి గ్రామాల సరిహద్దు ప్రాంతంలోని రోడ్డు మరీ అధ్వానంగా ఉంది. కొత్త నవరసపురం వెళ్లే రోడ్డు ప్రారంభంలో భారీ గోతులు ఉన్నాయి. ఈ గ్రామం మీదుగా నూతన రోడ్డు వేసేందుకు పాత రోడ్డును తవ్వేశారు. కొత్త రోడ్డు వేయకపోవడంతో గోతులు పూడ్చక పోవడంతో నవరసపురం, యలమంచిలి మండలం ఏనుగువానిలంక, బాడవ తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు నరకం చూస్తున్నారు. సీతారామపురం నుంచి కొప్పర్రు వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. వీరవాసరం మండలంలోని మత్స్యపురి వంతెన నుంచి మల్లవరం గ్రామంలోకి వెళ్లే అంతర్గత రోడ్డు ప్రారంభంలో భారీ గోతులతో దర్శనమిస్తుంది. అధ్వానంగా ఈ రోడ్లకు కనీస మరమ్మతులు చేసి గోతులు పూడ్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

– నరసాపురం రూరల్



గోతులతో ఉన్న కొప్పర్రు - సీతారామపురం రహదారి

రెవెన్యూ సదస్సులు వాయిదా

మొగల్తూరు: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా అధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు వాయిదా వేసినట్లు తహసీల్దార్ కె.రాజకిశోర్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం రెవెన్యూ సదస్సులు నిర్వహించే అవకాశం ఉందన్నారు. అయితే ఈ నెల 13 నుంచి జనవరి 3 వరకు రెవెన్యూ సదస్సులు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యుని కల్యాణం



జుత్తిగలో సుబ్రహ్మణ్యుని కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

పెనుమంట్ర: మండలంలో సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కల్యాణాలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. జుత్తిగ గ్రామంలోని శ్రీఉమావాసుకి రవిసోమేశ్వరస్వామి వారి ఆలయ ఆవరణలో ఉన్న శ్రీ వల్లీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో భక్తులు సామూహిక కల్యాణాలు నిర్వహించారు. బ్రాహ్మణ చెరువు గోస్తనీ పంటకాలువ ఒడ్డున ఉన్న శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి తాడి వీర్రెడ్డి, వినయలక్ష్మి దంపతులు, మార్టేరులో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యే శ్వర స్వామి వారికి పసుమర్తి రాజేష్, రాగిణి కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు. పూర్ణోదయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కేహెచ్‌వీ ప్రసాద్‌రెడ్డి, మానవతా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కొత్త సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

ఇసుక దోపిడీతో బరి తెగింపు



ఇందుగపల్లి రామానుజ రావు

పెనుగొండ: నాణ్యతలేని ఇసుకను అక్రమార్జన కోసం దోపిడి చేస్తూ ప్రజల ప్రాణాలతో టీడీపీ బరితెగించి చెలగాటం ఆడుతుందని హైకోర్టు న్యాయవాది ఇందుగపల్లి రామానుజరావు విమర్శించారు. శుక్రవారం పెనుగొండలో విలేకర్లతో మాట్లాడుతూ సముద్రపు పోటుతో సిద్ధాంతం వరకూ వశిష్ట గోదావరిలో ఇసుక ఉప్పు శాతం తగిలి కట్టుబడికి పనికి రాకుండా పోయిందని సంబంధిత శాఖ పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏ ఇసుక ర్యాంపు నిర్వహణకు అనుమతులు ఇవ్వలేదని వివరించారు. అయినా టీడీపీ నాయకులు బరితెగించి నడిపూడిలో ఇసుక తవ్వకాలు జరిపారన్నారు. కోడేరులో ర్యాంపు నిర్మాణానికి సన్నాహాలు చేశారని తెలిపారు. ఆచంట మండలం కరుగోరుమిల్లిలో ప్రజా ప్రతినిధి సోదరుడు రాత్రి వేళ తవ్వేస్తున్నాడంటూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అయోధ్యలంకకు చెందిన పడవలపై జీవనం చేసుకునే వారు ఇసుక తవ్వకం కోసం బోట్లుకు అనుమతిని ఇవ్వమంటూ స్థానిక ప్రజా ప్రతినిధి కాలం గడిపేశారని ఆరోపించారు. ఇసుకతో పాటు బెల్ట్ షాపుల్లోనూ టీడీపీ నాయకుల దందా కొనసాగుతుందన్నారు. పెనుగొండలో ఇటీవలే ముగ్గురు టీడీపీ నాయకులను అరెస్ట్ చేశారని తెలిపారు. అధికారులు సమస్యలపై స్పందించాలని, లేదంటే న్యాయ పోరాటం చేస్తానని హెచ్చరించారు.

ఉత్సాహంగా ఫేర్‌వెల్ డే

పాలకొల్లు సెంట్రల్: ప్రతి విద్యార్థీ క్రమశిక్షణతో తమ విద్యాభ్యాసం ముగించుకుని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ మల్లికార్జునశర్మ అన్నారు. శుక్రవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి, పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు డాక్టర్ ఎస్వీ రంగారావు, కార్మూరి రామలింగేశ్వరరావు, సి.త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు ఘన నివాళి

పాలకొల్లు అర్బన్: యువత అంబేడ్కర్ ఆశయాలకు అనుగణంగా నడచుకోవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి గుడాల గోపి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ అంబేడ్కర్ దేశానికి స్ఫూర్తి ప్రదాత అన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ నాయకులు ఖండవల్లి వాసు, ఉచ్చుల స్టాలిన్, జోగాడ ఉమామహేశ్వర రావు, రామాంజుల పెద మధు, మంద హరి కిరణ్, తండా శ్రీనివాస్, ఉండ్రాజవరపు రవి కుమార్, పైలా రాజశ్రీ, జవదాల సువర్ణరాజు, దేవ రాజేష్‌కుమార్, పాలపర్తి కృపానాథ్, కెల్లా పెద్దిరాజు, గుడాల సురేష్, పిల్లా అప్పాజీ, గానుబోయిన దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు మండలం కవిట పాటిమీద అంబేడ్కర్ వర్ధంతిని కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర దళిత మహాసభ అధ్యక్షుడు చింతపల్లి గురుప్రసాద్, మాల మహానాడు నాయకులు తరపట్ల మోహనరావు, బుడితి భీమారావు, సంఘ పెద్దలు మేడిది చిట్టిబాబు, యల్లమెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణంలో..

పాలకొల్లు సెంట్రల్: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం వాడవాడలా నిర్వహించారు. స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద పీవీ రావు మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్యవరప్రసాద్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం అంబేడ్కర్ చేసిన కృషిని కొనియాడారు. అలాగే ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15న గుంటూరులో జరగబోయే మాలల సింహ గర్జనలో ప్రతి మాల సోదరుడు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు దేవా రాజేష్, బుంగా జయరాజు, పిల్లుల అశోక్, రొక్కాల బెన్నిపాల్, తొండా శ్రీనివాస్, ఉప్పే పండుబాబు, ఉన్నమట్ల రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో...

మొగల్తూరు: ప్రపంచంలో ప్రతి ఒక్కరూ గర్వించదగిన ఆదర్శమూర్తి అంబేడ్కర్ అని పలువురు నాయకులు కొనియాడారు. శుక్రవారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా మొగల్తూరులోని గాంధీ బొమ్మల సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, నాయకులు పడవల సత్యనారాయణ, కాకర ప్రసాద్, కత్తిమండ ముత్యాలరావు, ఇంజేటి దానం, నల్లి నాగరాజు, మైలాబత్తుల రాంబాబు, మామిడిశెట్టి సత్యనారాయణ, బొడ్డుపల్లి సుబ్బారావు, కోనాల ప్రసాద్, వల్లమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు. పిట్టావారిపేటలో కొల్లాబత్తుల సత్యానందం, పాతకాలువసెంటర్‌లో బొడ్డుపల్లి సుబ్బారావు, కోనాల ప్రసాద్, వర్దనపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కేపీ పాలెంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, కొల్లాబత్తుల రాంపండు, అందే తాత,అల్లం చిన్న తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: నరసాపురం బార్ అసోసియేషన్‌హాల్‌లో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘ అధ్యక్షుడు చేగొండి బాలాజీ, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి రమేష్, కార్యదర్శి రంపాపుల్లాజీ, పూరిళ్ల శ్రీనివాస్, నెక్కంటి క్రాంతి తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎన్ కళాశాల, బీజీబీఎస్ మహిళా కళాశాలల్లో అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించారు.

పెనుగొండలో..

పెనుగొండ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 68వ వర్ధంతిని ఆచంట, పెనుగొండ, పోడూరు మండలాల్లో వాడవాడలా ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం ఇలపర్రులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, యువజన సంఘ కోశాధికారి పీతల ప్రభాకర్‌రావు, సభ్యులు కటికదల జయనందం, ఇంజేటి కిషోర్, ఉటాల తిమ్మరాజు, కోలాటి సురేష్‌లు పాల్గొన్నారు. పెనుగొండ పంచాయతీ సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ శాస్త్రి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ టీఎస్ఎన్ మూర్తి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు జి అనితకుమారి, సీపీఎం కార్యాలయంలో సీపీఎం , సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.



పాలకొల్లు అర్బన్: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గుడాల గోపి



పాలకొల్లు సెంట్రల్: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు



మొగల్తూరు: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పెనుగొండ: ఇలపర్రులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

పాలకొల్లు సెంట్రల్: సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయాల వద్ద చలువ పందిళ్లు విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం స్థానిక శ్రీ వల్లీ దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలో బ్రాడీపేట బైపాస్ రోడ్డులో లక్ష్మీ గణపతి ఆలయంలో కొలువై ఉన్న బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి, నాగరాజుపేటలో కొలువై ఉన్న వల్లీ దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో, పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామరామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ఉత్తరం వైపున ఉపాలయంలో కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, హౌసింగ్ బోర్డు కాలని శంభన్న అగ్రహారంలో శంభేశ్వరస్వామి ఉపాలయంలో కొలువై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి కల్యాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: మండలంలోని లిఖితపూడి, కొప్పర్రు, సీతారామపురం, లక్ష్మణేశ్వరం గ్రామాల్లో వేంచేసి ఉన్న ఆలయాలలో శ్రీ వల్లీదేవసేవ సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి వారి షష్ఠి కళ్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం వేకువజామునుండీ జరిగే సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయాలకు రంగులు వేయడం, ఆలయ ప్రాంగణంలో పందిళ్లు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. కొప్పర్రులో శుక్రవారం సాయంత్రం స్వామివారిని పల్లకిలో ఉంచి గ్రామంలోని పలువీధుల్లో ఊరేగించారు. అలాగే మండలంలోని దుర్గా లక్ష్మణేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవాన్ని పటిష్టంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు.

షష్ఠి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

మొగల్తూరు: సుబ్రహ్మణ్య షష్ఠికి మండలంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. మొగల్తూరులోని నాగదేవత ఆలయం, సుబ్రహ్మణ్యపురంలోని సుబ్రహ్మణ్య స్వామి, కోమటితిప్ప, పేరుపాలెం, పాతపాడు, కేపీ పాలెం, రామన్నపాలెం, ఆంబోతుతిప్ప గ్రామాల్లోని ఆలయాలు షష్ఠి ఉత్సవాలకు సిద్ధమయ్యాయి. ఆలయాల వద్ద విద్యుత్ దీపాలంకరణతో పాటు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తులు ప్రతి ఒక్కరూ స్వామి వారిని దర్శించుకునేలా క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. శనివారం వేకువ జాము నుంచే ఆలయాలకు తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.



పాలకొల్లు సెంట్రల్: లక్ష్మీగణపతి ఆలయంలో బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి



నరసాపురం రూరల్: లక్ష్మణేశ్వరంలో దుర్గా లక్ష్మణేశ్వస్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు